


ప్రయత్నం - ప్రయోగం - ప్రయోజనం!!

గత 50 రోజుల నుండి నర్సాయిపల్లి గ్రామంలో జరుగుతున్న అభయ సాధికారత కేంద్రాన్ని వ్యవస్థాపకులు 11.06.2025 సందర్శించారు. టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కేంద్రానికి ఇబ్బంది వచ్చిన కారణంగా గ్రామ సర్పంచి వారి ఇంటి ఆవరణంలో కేంద్రం నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చారు.

శిక్షకురాలు సైదమ్మ ముందే ఆలోచించి ఇప్పటిదాకా మహిళలు కుట్టిన వివిధ రకాల డ్రెస్సులు ప్రదర్శనగా ఏర్పాటు చేసారు. వారితో ముచ్చటిస్తూ...వ్యవస్థాపకులు, వారి శిక్షణ, హాజరు, ప్రవర్తన మరియు పరివర్తన గురించి వాకబు చేసారు.

ప్రధానంగా...మిగిలి వున్న 40 రోజులు ఏ విధంగా వారు నేర్చుకోవాలి అన్న విషయం మీద మాట్లాడారు. ప్రయత్నం చేయాలి లేదంటే జీవితంలో ఫలితాలు సాధించలేము...అలాగే రాక రకాల ప్రయోగాలు చేస్తేనే నైపుణ్యం వస్తుందని...అప్పుడు మాత్రమే ప్రయోజనం సిద్ధిస్తుందని సోదాహరణంగా చెప్పారు. మహిళలు

అందరూ ఎంతో ఉత్సాహంగా...వారు చెప్పిన విధంగా చేసి ముగింపు సమావేశంలో వారి పని తనాన్ని చూస్తామని మాట ఇచ్చారు. - అభయ బృందం